





# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం | 20 అక్టోబర్ | 2026 | పేజీలు 8 | www.manamepaper.com


## ప్రతి నీటి చుక్కను పొదుపు చేయాలి

### ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు 300 రోజుల ప్రణాళిక సిద్ధం

2

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

ఎల్‌నినో నేపథ్యంలో రానున్న 300 రోజులు అత్యంత కీలకమని, తాగు, సాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకోవాలని, ముఖ్యంగా డిసెంబర్, జనవరి నెలల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుండే అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

*- నల్లగొండ -అక్టోబర్ 19 (మనం ప్రతినిధి)*



### అదుపుతప్పి 102 అంబులెన్స్ బోల్తా

వాహనంలో ఎవరు లేకపోవడంతో తప్పిన ప్రమాదం

వివరాలు 6లో..

# నేడు దసరా

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటారు. విజయదశమి రోజున జమ్మి చెట్టును పూజించి, బంధుమిత్రులకు జమ్మి ఆకులను బంగారంగా భావించి, ఒకరికొకరు ఇచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటారు. రైతులు, వ్యాపారులు, కళాకారులు తమ పనిముట్లు, పుస్తకాలు, వాహనాలు మరియు ఆయుధాలను ప్రత్యేకంగా పూజిస్తారు.

**ముస్తాబైన పల్లె పట్టణం..**

**శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు**

*- లోపలి పేజీల్లో..*



### దసరా శుభాకాంక్షలు

**మంత్రి కోమటిరెడ్డి**

నల్లగొండ-అక్టోబర్ 19 (మనం ప్రతినిధి) : రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దసరా పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలు ఆయురా రోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని కోరారు.కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఈ పండుగ శుభాలను తీసుకురావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, ప్రజల ఆశయాలు నెరవేరాలని మంత్రి కోమటిరెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.



### చెడుపై మంచి విజయం దసరా పండుగ

**మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

సూర్యాపేట, అక్టోబర్ 19 (మనం ప్రతినిధి) :! విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాలను తీసుకురావాలని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. విజయదశమి పండుగను పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా ప్రజలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని, రైతులు, కార్మికులు, ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.



### దసరా శుభాకాంక్షలు

**మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

నల్లగొండ -అక్టోబర్ 19( మనం ప్రతినిధి) : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "చెడుపై మంచి సాధించిన విజయానికి, అధర్మంపై ధర్మం సాధించిన గెలుపునకు ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగకు మన సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన స్థానం ఉంది. విజయదశమి ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలను, విజయాలను తీసుకురావాలి. ఈ విజయదశమి ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని కోరుకుంటూ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని తెలిపారు.

# ప్రతి నీటి చుక్కను పొదుపు చేయాలి

**కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్లగొండ –అక్టోబర్ 19 (మనం ప్రతినిధి): గ్రామాలు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో తాగునీటికి ఇబ్బంది రాకుండా వచ్చే ఆగస్టు వరకు నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీల్లో నీటి వనరులకు సంబంధించిన రిజిస్టర్లను నిర్వహించాలని, నీటి సరఫరా వ్యవస్థలో లీకేజీలను అరికట్టాలని, పాడైన పైపులు, ట్యాంకులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. పబ్లిక్ హెల్త్ శాఖ, మిషన్ భగీరథ, అమృత్ పథకం అధికారులతో సమన్వయం చేసుకొని నీటి సరఫరా ప్రణాళికను సిద్ధం చేయాలని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లోనూ నీటిని పొదుపుగా వినియోగించే విధానాలను అమలు చేయాలన్నారు. వాహనాలను పైపులతో కడగకుండా బకెట్ నీటితో శుభ్రం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, దుకాణాలు, వాహనాల శుభ్రత కేంద్రాల్లోనూ నీటి వృథాను నివారించాలని ఆదేశించారు. నీటిని వృథా చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, నీటి కొరతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగానికి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ అధికారులు రైతులకు ముందస్తు సూచనలు చేయాలని కలెక్టర్ తెలిపారు. యాసంగిలో వరి సాగు చేయకుండా, తక్కువ నీటితో పండే వేరుశనగ, జొన్నలు, మినుములు, కందులు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. 90 రోజుల్లో పండే పంటలపై రైతులకు వివరించాలని, పండించిన పంటలకు సరైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పల్లె దవాఖానాల్లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలను తక్షణమే గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా నీటి కొరత ఉంటే భూగర్భ జల వనరులు, మిషన్ భగీరథ ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పిల్లలు, విద్యార్థులు, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పశువులు, అటవి జంతువులకు తాగునీటి కొరత ఏర్పడకుండా నీటి లభ్యత ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, నీరు అందక జంతువులు మృత్యువాత పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇళ్లపై సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పథకాలపై వివరించాలని, సోలార్ పంపుసెట్ల వినియోగాన్ని ప్రోత్సహించాలని అన్నారు. కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలోనూ సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి. శేఖర్ రెడ్డి ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కాగా ఈ సోమవారం రెవిన్యూ శాఖకు(21) ఫిర్యాదులు, ఇతర శాఖలకు(28) ఫిర్యాదులు మొత్తం(49) ఫిర్యాదులు వచ్చాయి.

# కప్పు' చే ' జారిన.. కాంతి తగ్గని మెరుపు సూర్యులు

**పోరాడి ఓడినా..పోరాట వీరులు**

ఊరుకొండ అక్టోబర్ 19 (మనం న్యూస్) : ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట గ్రామపంచాయతీ వాలీబాల్ యువజన ఆటగాళ్లు సోమవారం కల్వకుర్తి డివిజన్ స్థాయి తాండ్ర గ్రామంలో కయితి విజయ్ కుమార్ రెడ్డి స్మారక టోర్నమెంట్లో హోరా,హోరిలో జరిగిన పోటీలో వాలీబాల్ ద్వితీయ స్థానం స్థానిక సర్పంచ్ కాయితీ ఆశాదీప్ రెడ్డి చేతుల మీదుగా ద్వితీయ బహుమతి సంపాదించుకోవడం మండలానికి గర్వకారణం. రణరంగంలో రన్నరప్‌గా నిలిచిన సింగాల నిలకడ ఆట ఏదైనా గెలుపోటములు సహజం. కానీ, ఈరోజు జరిగిన వాలీబాల్ తుది పోరులో మైదానం సాక్షిగా మన ఆటగాళ్లు చూపిన పట్టుదల,గెలిచిన జట్టు సంబరాల కంటే మిన్నగా నిలిచింది.విజేతకు దక్కింది కేవలం కప్పు మాత్రమే,కానీ రన్నరప్‌గా నిలిచిన మన జట్టు గెలుచుకుంది ప్రేక్షకుల గుండె చప్పుళ్లను,నెట్ల నడుమ,స్మాషల జడివాన,మ్యాచ్ మొదలైన క్షణం నుండి ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. బంతి గాల్లో లేచిన ప్రతిసారీ ప్రేక్షకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. అటువైపు నుంచి దూసుకొచ్చే వాయువేగపు స్మాషలను, మన డిఫెండర్లు గోడలై అడ్డుకుంటే, గాల్లోకి లేచి మన స్పైకర్లు



కొట్టిన దెబ్బలకు అవతలి కోర్టు అదిరిపోయింది. బంతిని నేలకు తాకనీయకుండా శూలాల వంటి చేతులతో 'లిఫ్ట్' చేస్తుంటే, మైదానం ఈలలు, కేకలతో మారుమోగింది. చెమటల జోరు,పట్టు వదలకుండా కొట్టారులు స్మాషలు.నెట్టు దాటకుండా అడ్డుకున్నారు బ్లాకర్లు.ఆటలో చూపించారు అంతులేని జోరు.చివరి నిమిషం దాకా సాగింది హోరాహోరీ పోరు.రాకెట్ వేగంతో దూసుకొచ్చిన బంతులను కూడా 'లిబెరో'లు అద్భుతంగా అందుకుంటూ ఉంటే,ప్రత్యర్థి జట్టుకు చెమటలు పట్టాయి. పాయింటు, పాయింటుకూ ఉత్కంఠ పెరిగింది. అదృష్టం కాస్త అటువైపు మొగ్గడంతో లక్ష్మీదేవి విజేతలను వరించింది కానీ,వీరత్వంలో మనోళ్లు ఏమాత్రం తగ్గలేదు.కన్నీరు కాదు.ఇది మరో విజయానికి నాంది.చివరి సెట్‌లో తృటిలో విజయం చేజారినా,మన ఆటగాళ్ల కళ్లలో ఓటమి తాలూకు నైరాశ్యం లేదు.మరింత బలంగా తిరిగి వస్తామనే కసి రగిలింది.గెలుపు పిలుపు అందుకోలేకపోయినా, ఈ రన్నరప్ స్థానం రేపటి సువర్ణ అధ్యాయానికి పునాది రాయి.సింహం రెండు అడుగులు వెనక్కి వేసింది వేటాడటానికే కానీ,భయపడి కాదు.ప్రతిభకు ప్రతీకగా నిలిచి,రన్నరప్‌గా శభాష్ అనిపించుకున్న మన వాలీబాల్ యోధులకు మండల వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురిసింది.పలువురు రాజకీయ నాయకులు అభినందించారు. హృదయపూర్వక అభినందనలు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు షబ్బీర్,వాలీబాల్ సంహోదారులు అమీర్,ఇబ్రహీం. పాల్గొన్నారు.

# రహదారులకు రూ.2.80 కోట్ల నిధులు మంజూరు

**మీట్యా తండా-వసంతాపురం సీఏడీ రోడ్డుకు రూ.1.30 కోట్లు**

**పాలవరం-పాలేరు వాగు రోడ్డుకు రూ.1.50 కోట్లు**



అనంతగిరి అక్టోబర్ 19( మనం న్యూస్) : మండలంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.2.80 కోట్ల నిధులు మంజూరు అయినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని మీట్యా తండా నుంచి వసంతాపురం సీఏడీ రోడ్డు వరకు రహదారి నిర్మాణానికి రూ.1.30 కోట్లు, పాలవరం నుంచి పాలేరు వాగు వరకు రహదారి నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ రెండు రహదారుల నిర్మాణం పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తగ్గుతాయని, ముఖ్యంగా రైతులు, గిరిజన తండాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు కీలకమని, ఈ నిధులతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# విజయదశమి శుభాకాంక్షలు

**చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**



చండూరు, అక్టోబర్ 19 (మనం న్యూస్) : పవిత్ర దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీ ప్రజలందరికీ పురపాలక చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ ప్రజల జీవితాల్లోనూ వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. అలాగే, పట్టణ ప్రజలంతా ఐక్యమత్యంతో, పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ... చండూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడంలో తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

# ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**డీసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డి**



వనపర్తి అక్టోబర్ 20 (మనం ప్రతినిధి) : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే ఈ దసరా పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నట్లు డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో తులతూగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ప్రజల మధ్య ప్రేమానురాగాలు, ఐక్యత వెల్లివిరిసి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానని స్పష్టం చేశారు. అలాగే ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రజలందరికీ విజయాలు చేకూర్చాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన కీర్తిప్రియ

**అభినందించి సన్మానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

వనపర్తి, అక్టోబర్ 20 (మనం ప్రతినిధి) : వనపర్తి మండలం రాజపేట గ్రామానికి చెందిన రెట్టల కీర్తిప్రియ ఎంబీబీఎస్‌లో 494 మార్కులు సాధించి సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సంపాదించింది. ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలోని తన నివాసంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కీర్తిప్రియను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రాజపేట గ్రామానికి చెందిన సర్మద, గంగాధర్ గౌడ్ దంపతుల కుమార్తె అయిన కీర్తిప్రియ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మాజీ మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, వెంకట్ సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు కె.మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, చిట్యాల రాము, సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, హలీం తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు

**ఎమ్మెల్సీ ఓటు నమోదు పై అవగాహన కార్యక్రమం**

**ప్రారంభించిన హుజూర్నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి**



నేరేడుచర్ల అక్టోబర్ 19 మనం న్యూస్ : అమలు చేయలేని అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రుల ఓటు అడిగే హక్కు లేదని బీఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి విమర్శించారు. నేరేడుచర్ల పట్టణ కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు సోమవారం జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. 2023 లో డిగ్రీ పట్టా పొందిన ప్రతీ ఒక్కరు ఎమ్మెల్సీ ఓటరు గా నమోదు చేసు కోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఓటర్స్ ను గుర్తించి ఓటరుగా నమోదు చేసి పార్టీ సూచించిన అభ్యర్థి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలైన ఆడపిల్లలకు స్కూటీలు 5 లక్షల విద్యా భరోసా కార్డు కేజీ టు పీజీ వరకు అమలు చేస్తా అని మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు , మాజీ జెడ్పిటిసి, నియోజకవర్గ నాయకులు కొప్పుల సైదిరెడ్డి , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట రెడ్డి, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పి రెడ్డి సీనియర్ నాయకులు డాక్టర్ కె ఎల్ ఎన్ రెడ్డి హుజూర్నగర్ పట్టణ మాజీ వైస్ చైర్మన్, సీనియర్ నాయకులు జక్కుల నాగేశ్వరరావు సీనియర్ నాయకులు చెన్నబోయిన సైదులు నేరేడుచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు మఠంపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య సీనియర్ నాయకులు మన్నెం శ్రీనివాస్ రెడ్డి హుజూర్నగర్ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ బెల్లంకొండ అమర గౌడ్ మేళ్లచెరువు నాయకులు, సర్పంచ్ బచ్చు శ్రీనివాస్ రెడ్డి, నేరేడుచర్ల నాయకులు ఎల్లబోయిన లింగయ్య గారు, యశోద రాములు, వస్కుల సుదర్శన్, ఇసుపాల పిచ్చిరెడ్డి, గుర్రం మార్కండేయ, పోకబత్తిని శేఖర్,. హుస్సేన్, రాజేష్, పాల్వాయి కృష్ణ మూర్తి, లంకేపల్లి నాగార్జున, లకుమల్ల రవీందర్ , నందిపాటి గురవయ్య, అంబటి నాగయ్య, రామస్వామి, ఇంజమూరి శ్రీను, సాయి, చిట్యాల శ్రీనివాస్, ఆరే సైదులు, బుడిగె వెంకన్న,సతీష్ పాల్గొన్నారు.



## జలాల్ పురం పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ

తిరుమలగిరి అక్టోబర్ 19 (మనం న్యూస్) : తిరుమలగిరి మండలం జలాల్పురం గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా సర్పంచ్ బెట్టెం గణేశ్వరి రాజు సోమవారం దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, వేముల రవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా వెంకట లక్ష్మారెడ్డి

తిరుమలగిరి అక్టోబర్ 19 (మనం న్యూస్) : తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొమ్మిడి వెంకటలక్ష్మ రెడ్డిని నియమిస్తూ ఎమ్మెల్యే మందుల సామేలు నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమపై నమ్మకంతో పార్టీ పట్టణ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.

## పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతికి రండి

తిరుమలగిరి అక్టోబర్ 19 (మనం న్యూస్) : తెలంగాణ రాబిన్ హుడ్, ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలు ఈ నెల 22 న హైదరాబాద్ రవీంద్ర భారతి కి తరలిరావాలని తిరుమలగిరి మండల కేంద్రంలో పూలే అంబేద్కర్ చౌరస్తాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగాఅధ్యక్షులు మేడబోయిన యాదగిరి మాట్లాడుతూ22న హైదరాబాద్ రవీంద్రభారతిలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను అధికారికంగా, అత్యంత వైభవంగా జరుపుకోనున్నామని ముదిరాజ్ నాయకులు, యువకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు వేడుకలకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.అణగారిన వర్గాల హక్కుల కోసం, నిరుపేదల ఆకలి తీర్చడం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న అని కొనియాడారు. ఆయన త్యాగనిరతిని, పోరాట స్ఫూర్తిని నేటి యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కులమతాలకు అతీతంగా పేదల అభ్యున్నతికి పాటుపడిన సాయన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముదిరాజ్ సంఘం సభ్యులు దొంతరబోయిన నాగరాజు, యాకన్న, సత్యనారాయణ, సమ్మయ్య, నరేష్, అంజయ్య, హరీష్, మహేష్, గణేష్, పరశురాం పాల్గొన్నారు.





## అమ్మవారి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలి

**భవాని యూత్ ఆధ్వర్యంలో అన్నదానం**

నేరేడుచర్ల అక్టోబర్ 19 మనం న్యూస్ : అమ్మవారి దయతో అందరు సుభిక్షంగా ఉండాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. నేరేడుచర్ల పట్టణం శివాజీనగర్లో ఏర్పాటుచేసిన శ్రీ భవాని మాతకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో సోమవారం అమ్మవారిని మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చేలా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భవాని యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు సమాజంలో భక్తిభావాన్ని,ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్,తాళ్ల సురేష్ రెడ్డి,లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు,లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు కర్రి సూరిబాబు,సభ్యులు డి.శంకరాచారి,లలిత,మంగ్య నాయక్ మరియు భవాని మాలధారులు,భక్తులు,స్థానిక ప్రజలు,భవాని యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగడిపేటలో ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

**అమ్మవారిని దర్శించుకున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

చండూరు, అక్టోబర్ 19: (మనం న్యూస్ ) : చండూరు మున్సిపాలిటీ పరిధిలోని చారిత్రాత్మక అంగడిపేటలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ప్రముఖ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి దర్శించుకున్నారు. శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ కార్యనిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లో శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చనలు, హారతులు సమర్పించి రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో మరియు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ తల్లిని ప్రార్థించారు. ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అంగడిపేటలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులతో అంగడిపేట కిటకిటలాడింది. యువత సేవలు: స్థానిక యువత ఏకమై పండగను అత్యంత నిబద్ధతతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం అభినందనీయం అని జాజుల శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు.



## చెడుపై మంచి విజయం సాధించడమే విజయదశమి

### మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు : కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి



మాడుగులపల్లి, అక్టోబర్ 19 (మనం న్యూస్) : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాడుగులపల్లి మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందం, ఆరోగ్యం, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐకమత్యంతో, పరస్పర ప్రేమాభిమానాలతో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మండల ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ విజయపథంలో పయనిస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, శుభాలు తీసుకురావాలని కోరుకుంటూ మరోసారి మండల ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



## బతుకమ్మ పండగకు వసతుల కల్పనలో విఫలం

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 19, మనం న్యూస్: రాష్ట్రంలో అతి పెద్ద పండుగైన బతుకమ్మ వేడుకల్లో మహిళలంతా ఒకచోట చేరి ఎంతో ఆనందంగా జరుపుకోవాల్సి ఉండగా వారికి కల్పించాల్సిన వసతుల కల్పనలో సూర్యాపేట మున్సిపాలిటీ పూర్తిగా విఫలం చెందిందని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ ఆరోపించారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు వన్నె తెస్తునే ఖండంతరాలకు విస్తరించిన బతుకమ్మ ఏర్పాట్లు సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహిళలను నిరాశ పరిచాయని, గతంలో మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు అద్భుతమైన బతుకమ్మ ఘాట్ ను నిర్మించి ప్రతి యేటా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో బతుకమ్మ ఉత్సవాలను నీరుగార్చేలా ఎలాంటి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయకుండా మహిళలను నిరాశ పర్చారన్నారు. బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేసేందుకు కనీసం సిబ్బందిని ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో మంచినీటి సమస్యతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, దోమల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ హాయంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పదేళ్లలో అద్భుతమైన అభివృద్ధి చేస్తే మూడేళ్ళ కాంగ్రెస్ పాలన 60 యేళ్ళ కిందటి వినాశనాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ పోతురాజు ఇందుశ్రీ, మహిళా నాయకురాళ్ళు ఎస్ కె సల్మామస్తాన్, సారంగుల కరుణశ్రీ, కల్లెపల్లి మహేశ్వరి, ఢిల్లీ పావని, భవాని తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికకు మరమ్మతులు

### మనం కథనానికి కదలిన యంత్రాంగం


బతికున్నవారికి హామీలు.. చనిపోయినవారికి స్మశాన వాటిక కూడా లేదు

మనం






కోదాడ, అక్టోబర్ 19(మనం న్యూస్): పట్టణ పరిధిలోని తమ్మర నాలుగవ వార్డులో గల ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధిపై మనం పేపర్లో ఈ మధ్యకాలంలో ప్రస్తుతమైన బతికున్న వారికి హామీలు.. చనిపోయిన వారికి స్మశాన వాటికకు కూడా లేదు.. ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్న కథనంపై మున్సిపల్ అధికారులు స్పందించిన మున్సిపల్ అధికారులు తక్షణమే స్మశాన వాటికలో పిచ్చి మొక్కలను పీకేసి స్మశాన వాటికలో మట్టిని తొలించి మొత్తం చదును చేసినారు. స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, నాలుగో వార్డ్ కౌన్సిలర్ సుల్తాని సుజాత రాంబాబు లకు కృతజ్ఞతలు తెలిపారు.

**ఎస్సీ స్మశాన వాటికకు అభివృద్ధికి సహకరిస్తా -కౌన్సిలర్ సుల్తాని సుజాత రాంబాబు**

నాలుగో వార్డ్ లో ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధికి మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో ప్రహరీ గోడ నిర్మాణానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.

## అనుమతి లేనిదే పటాకుల కేంద్రాలు ఏర్పాటు చేయొద్దు

### స్టేషన్ ఫైర్ ఆఫీసర్ హుజూర్నగర్ సుబ్బరామిరెడ్డి



నేరేడుచర్ల అక్టోబర్ 19 మనం న్యూస్ : శాఖపరమైన అనుమతులు లేనిదే ఎటువంటి బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయవద్దని హుజూర్నగర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సుబ్బరామిరెడ్డి అన్నారు. నేరేడుచర్ల పట్టణం హుజూర్నగర్ రోడ్డు నందు దసరా దీపావళి సందర్భంగా స్థానిక వ్యాపారులు బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ కేంద్రాలను నేరేడుచర్ల ఎస్సై గోపాల్ రెడ్డి తో కలిసి సోమవారం ఫైర్ ఆఫీసర్ పరిశీలించారు. నివాసాల ప్రాంతాలలో ఇలా టెంట్లు ఏర్పాటు చేసి అనుమతులు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేయడం వలన చిన్న ప్రమాదం జరిగిన పెద్ద నష్టం జరుగుతుందని అనుమతులు తీసుకొని విడివిడిగా జన సంచారం లేని అవుట్ కట్స్ నందు మాత్రమే ఏర్పాటు చేయాలని దుకాణదారులకు వివరించారు. పోలీసు వారు చెప్పిన సూచనలు పాటిస్తూ స్థానిక వ్యాపారులు ఉదయం నుంచి కష్టపడి ఏర్పాటు చేసుకున్న కేంద్రాలను మూసివేసి సరుకును తరలించారు.

# చండూర్‌లో వైభవంగా ముగింపు దశకు శరన్నవరాత్రులు

### మార్కండేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా జగన్మాత 9వ రోజు ఉత్సవాలు

చండూర్, అక్టోబర్ 19 ( మనం న్యూస్ ) : భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతుండగా చండూరు పట్టణంలోని చారిత్రక ప్రసిద్ధి గాంచిన శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజైన సోమవారం నాడు జగన్మాతను కొలుస్తూ ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు అంబరాన్ని తాకాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు సమర్పించారు.

**భక్తిసంద్రమైన మార్కండేశ్వర ఆలయం**

గత కొద్ది రోజులుగా వేద మంత్రోచ్చారణలు, అమ్మవారి నామస్మరణతో మార్మోగుతున్న మార్కండేశ్వర స్వామి ఆలయం 9వ రోజు నవరాత్రి వేడుకలతో మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. తెల్లవారుజాము నుంచే ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అమ్మవారి మూలవిరాట్‌తో పాటు విశేష అలంకరణలో ఉన్న ప్రత్యేక ఉత్సవ విగ్రహం భక్తులకు కనువిందు చేసింది.

**ప్రత్యేక అలంకరణలో జగన్మాత దర్శనం**

నవరాత్రుల చివరి దశకు చేరుకున్న వేళ, 9వ రోజు అమ్మవారిని అత్యంత రమణీయంగా, దివ్య మనోహరంగా అలంకరించారు. అమ్మవారికి భక్తులు పసుపు, కుంకుమలు, పూలమాలలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాల కాంతులతో, ప్రత్యేక అలంకరణలతో దేదీప్యమానంగా వెలిగిపోయింది.

**పోటెత్తిన భక్తజనం.. విశేష పూజలు**

మహానవమి పర్వదినాన్ని తలపించేలా సాగిన ఈ వేడుకల్లో పాల్గొనేందుకు చండూర్ పట్టణంలోని మహిళలు, భక్తులు అమ్మవారి అభిషేకాలు కుంకుమార్చనలు, భజన కీర్తనలలో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు..



# అన్నారంలో మహిషాసుర మర్దిని ఘట్టం అద్భుతం

మహిషాసురుడిపై మాతా మహాశక్తి విజయం

అన్నారంలో మహిషాసుర మర్దిని అవతారంలో కనకదుర్గాదేవి

భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా సంహార ఘట్టం

మార్మోగిన అమ్మవారి నామస్మరణ

కుంచాల శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్





తుంగతుర్తి : అక్టోబర్ 19,( మనం న్యూస్) : మండల పరిధిలోని అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి , మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన మహిషాసుర మర్దిని ఘట్టం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలు నిర్విఘ్నంగా పూర్తి చేసుకుని 26 వ సంవత్సరంలో అమ్మవారిని ప్రతిష్ఠించడం జరిగిందన్నారు. అమ్మవారు మహిషాసు-రుడిని సంహరించే ఘట్టాన్ని అత్యంత అద్భుతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రదర్శించడంతో గ్రామం మొత్తం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. మహిషాసురుడి దురహంకారానికి, అధర్మానికి ముగింపు పలుకుతూ మహాశక్తి స్వరూపిణి కనకదుర్గాదేవి మహిషాసుర మర్దిని రూపంలో అవతరించి రాక్షసుడిని సంహరించే దృశ్యం ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మవారి అలంకరణ, ఆయుధధారణ, సింహవాహనం, మహిషాసురుడి సంహార ఘట్టం భక్తుల్లో భక్తిభావాన్ని ఉప్పొంగించింది.

**అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక**

మహిషాసుర సంహారం కేవలం ఒక పౌరాణిక ఘట్టం మాత్రమే కాదని, చెడుపై మంచి, అధర్మంపై ధర్మం, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక అని నిర్వాహకులు పేర్కొన్నారు. అమ్మవారి మహిషాసుర మర్దిని రూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు "జై కనకదుర్గాదేవి.. జై జై దు-ర్గమ్మ" నామస్మరణతో మార్మోగాయి. మహిళలు, యువత, చిన్నారులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిషాసుర మర్దిని సంహార ఘట్టాన్ని వీక్షించారు.

**సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన ఏర్పాట్లు**

నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా కొనసాగేందుకు సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాతా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామ ప్రజల సహకారంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. మహిషాసుర మర్దిని సంహార ఘట్టం విజయవంతంగా నిర్వహించడంతో అన్నారం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి, సంప్రదాయం, ఐక్యతను చాటుతూ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు భక్తులు , యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు

**కాంగ్రెస్‌పార్టీ మండల ఉపాధ్యక్షులు బొడిగె ఆనంద్‌గౌడ్**



చౌటుప్పల్, అక్టోబర్ 19(మనం న్యూస్) : ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్‌పార్టీ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు బొడిగె ఆనంద్‌గౌడ్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన మనం న్యూస్‌తో మాట్లాడారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచేది విజయదశమి పండుగ అన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా దసరా పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని కోరారు. ప్రజలందరికి మంచి జరగాలని, సమాజంలో ఐక్యమత్యం, సోదరభావం మరింత పెంపొందాలని ఆకాంక్షించారు.

# సింగారెడ్డి పాలెంలో అన్నప్రసాద వితరణ

పెన్ పహాడ్ అక్టోబర్ 19(మనం న్యూస్): మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో కనకదుర్గ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ గణేశ్ భవానీ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ.. నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులకు,భక్తులకు అన్నప్రసాదాన్ని అందించి అమ్మవారి పట్ల తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు ఇందులో యూత్ సభ్యులు హాజరై భక్తులకు అన్నప్రసాద వితరణలో సహకరించారు భక్తి భావంతో నిర్వహించిన దీని ద్వారా అన్నప్రసాదం యొక్క ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఒగ్గు కిరణ్ కుమార్,శ్రీ గణేశ్ భవానీ యూత్ సభ్యులు ఖమ్మంపాటి మహేష్ ఉమ, సర్పంచ్ (గురుస్వామి), కొన్నె శ్రీనివాస్ బోస్, ఖమ్మంపాటి లింగయ్య, జక్కుల మనోహర్, కొన్నె గణేష్, ఆకుల ఉపేందర్, కొమ్ము వెంకన్న, చల్లగుండ్ల విఘ్నేష్, కొన్నె అఖిరానంధన్,ఖమ్మంపాటి సాయి చరణ్, ఖమ్మంపాటి ఈశ్వర్, గున్నాల సందీప్, ఖమ్మంపాటి కార్తీక్, పోలపల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా గోపూజ, అన్నదానం

మేళ్లచెరువు అక్టోబర్ 19 మనం న్యూస్ : మేళ్లచెరువు గ్రామంలోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి చేరుకోవడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ముందుగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. వైభవంగా వాయు లింగ అభిషేకం నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు శ్రీ ఇష్టకామేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పంచామృత అభిషేకం, అలంకరణ కుంకుమ పూజ అమ్మవారికి పంచ హారతులు సమర్పించారు. రాహు కేతువులకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి మహానివేదన, హారతి సమర్పించారు. భక్తులకు ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని మేళ్లచెరువు గ్రామానికి చెందిన ఊటుకూరు లక్ష్మీపతి శ్రీదేవి దంపతులు వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకునూరి భాస్కర్ రెడ్డి, పల్లె భాస్కర్ రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు కొంక పాక విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పెండ్లి లచ్చయ్య, ధర్మకర్తలు , బా రెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రామకృష్ణ, రామారావు దేవమని పలువురు భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాకాళి దేవి అలంకారంలో అమ్మవారు



మేళ్లచెరువు అక్టోబర్ 19 మనం న్యూస్: స్థానిక వనదుర్గ అమ్మవారి దేవాలయంలో తొమ్మిదవ రోజు అమ్మవారు మహాకాళి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి త్రిశతి పూజ, మహావిద్య, రాజ్యశ్యామల, దశమహావిద్య, ప్రత్యంగిర హోమాలు, ఘనంగా నిర్వహించారు . సాయంత్రం అమ్మవారికి శ్రీచక్రార్చన మంత్రపుష్ప నీరాజనం, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. రేపు అనగా మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటల కి మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, అవబృద్ధం వేద ఆశీర్వచనం పండిత సత్కారం జరుగుతుందని పీఠం నిర్వాహకులు తెలిపారు.ఇట్టి కార్యక్రమాలు బ్రహ్మ శ్రీ వేద మూర్తులు కొంకపాక రాధాకృష్ణ మూర్తి, సీతాకుమారి, భానుకిరణ్ శర్మ, సాయి శర్మ, రామకృష్ణ శర్మ, దీపక్ శర్మ మరియు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



# అయ్యప్ప సన్నిధిలో అన్నదానం

**13వ రోజు సుమారు 200 మంది స్వాములకు అన్నప్రసాదం**

అనంతగిరి అక్టోబర్ 19( మనం న్యూస్ ) : తెలంగాణ శబరిమలగా ప్రసిద్ధి చెందిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం 13వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది అయ్యప్ప స్వాములు అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని 13వ రోజు అన్నప్రసాద వితరణకు మహారాజ పోషకులు కోమండూరి రాంమోహన్ గురుస్వామి, డల్లాస్ అయ్యప్ప భక్త బృందం, పసుమర్తి హరిప్రకాష్--ప్రత్యూష దంపతులు దాతలుగా అందించారని స్వాములకు అన్నప్రసాదం అందించేందుకు సహకరించిన దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి సత్యనారాయణ, సమితి జిల్లా ఆర్గనైజర్ జగిని ప్రసాద్, పందిరి వీరయ్య నరసింహారావు, సట్టు యాదగిరి మాలధారణ స్వాములు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో జిల్లాలో వెట్టిచాకిరిని నిర్మూలించాలి

**కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్లగొండ అక్టోబర్ 19( మనం ప్రతినిధి) : అందరి సహకారంతో నల్గొండ జిల్లాలో వెట్టిచాకిరి నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కార్మిక శాఖ ఆధ్వర్యంలో "అసంఘటిత రంగ కార్మికుల పై రూపొందించిన స్వేచ్ఛ రథాన్ని" జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వెట్టిచాకిరి, బానిసత్వం అనేది అనాదిగా వస్తున్న సామాజిక రుగ్మత అని అన్నారు. వెట్టి చాకిరి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ప్రచార రథాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనుందని, ఈ ప్రచార రథాలు 20 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, సంతలు, గ్రామ చావడీలు ,జనసమ్మర్దం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో వెట్టిచాకిరి, బానిసత్వం నిర్మూలన పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. వెట్టిచాకిరిని నిర్మూలించే విషయమై



కళాకారులు పాటలు, దృశ్య రూపకాలు, కరపత్రాలు, గోడపత్రికల రూపంలో అందరికీ విస్తృతంగా తెలియజేస్తారని తెలిపారు. జిల్లా ప్రజలు వెట్టి చాకిరి పట్ల జాగరూకులై ఉండాలని, జిల్లాలో వెట్టి చాకిరి పేరు వినపడకుండా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెట్టిచాకిరి పై ఎవరి కైనా సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 08069434343 కు తెలియజేయాలన్నారు. వెట్టి చాకిరి, బానిసత్వ నిర్మూలనకు కార్మిక,రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, తదితర శాఖల సమన్వయం ముఖ్యమని, అందరి సహకారంతో వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, కార్మికశాఖ ఉప కమీషనర్ చంద్రశేఖర్ గౌడ్, సహాయ కమిషనర్లు పి .అరుణ, సయ్యద్ మొయిజుద్దీన్, జిల్లా సంక్షేమ అధికారి లావణ్య, ఏ హెచ్ టి యు అంజలి, సిడబ్ల్యుసి చైర్మన్ చింతా కృష్ణ, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి గణేష్, కోఆర్డినేటర్ మహేష్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్టిచాకిరి నిర్మూలనపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.



# ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలి

**పటేల్ రమేష్ రెడ్డి**

పెన్ పహాడ్ అక్టోబర్ 19 (మనం న్యూస్):ప్రజలంతా సుభిక్షంగా సుఖ శాంతులతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో గ్రామానికి చెందిన మలిగిరెడ్డి సంజీవరెడ్డి, సామ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ దుర్గాదేవి అమ్మవారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లుగా తెలిపారు అలాగే సూర్యాపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి,ప్రజల సంక్షేమంతో ముందుకు సాగాలని అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి రంగారెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, గాయం కర్ణాకర్ రెడ్డి, యాట ఉపేందర్, ఒగ్గు దేవయ్య, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడమే చేయూత ఫౌండేషన్ లక్ష్యం

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

కోదాడ//నడిగూడెం, అక్టోబర్ 19(మనం న్యూస్): గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి తగిన ప్రోత్సాహం అందించడమే చేయూత ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వయంగా కబడ్డీ ఆడి వారిని ప్రోత్సహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు



లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత తమ క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కబడ్డీ పోటీల నిర్వహణకు సహకరించిన దాతలను, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ను చేయూత ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, టిఎస్ఏ స్టేట్ ప్రెసిడెంట్ నలమాద శ్రీకాంత్ యాదవ్, ఆర్ఎస్యూయువిఆర్ఇ ఫౌండేషన్ సభ్యులు చిత్తలూరి అనిల్ మండల సమన్వయ సమితి సభ్యులు అనంతుల ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్, వార్డు సభ్యురాలు దున్న మనీషా, బీఆర్ఎస్ నాయకులు అనంతుల మహేష్, పోలేపల్లి వెంకటేశ్వర్లు, నల్లమాద నారాయణరావు, మేకల గంగరాజు, ఎస్కే జలీల్, ఎండీ రఫీ, మౌలానా, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, చేయూత ఫౌండేషన్ సభ్యులు మేకల వీరబాబు మేకల సాయి శనగని కరుణాకర్ శ్రీరాముల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి 102 అంబులెన్సు బోల్తా

**వాహనంలో ఎవరు లేకపోవడంతో తప్పిన ప్రమాదం**

పెన్ పహాడ్ అక్టోబర్ 19 (మనం న్యూస్):మూల మలుపు వద్ద అదుపుతప్పి 102 వాహనం బోల్తా పడిన సంఘటన మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన సోమవారం చోటుచేసుకుంది స్థానికులు, సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... గర్భిణీ



స్త్రీలను ప్రసవం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 102 అంబులెన్స్ వాహనం మండల కేంద్రం నుండి సూర్యాపేట వైపు వెళుతుండగా పిఏసిఎస్ కార్యాలయం సమీపంలో మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి అదుపుతప్పి పొలాల్లోకి తీసుకెళ్లి బోల్తా పడింది అయితే ఈ వాహనంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు.

# రైతు మహాసభలను జయప్రదం చేయాలి

**నవంబర్ 15 నుంచి 18 వరకు**

**36వ జాతీయ కిసాన్ మహాసభలు**

**లక్ష మందితో భారీ ప్రదర్శన**

**300 స్టాళ్లతో వ్యవసాయ పరికరాల ప్రదర్శన**

**నల్లగొండలో బెలూన్ ఆవిష్కరణ**

**ఆహ్వాన సంఘం కార్యాలయం ప్రారంభం**

**ఆహ్వాన సంఘం అధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి**




నల్లగొండ- అక్టోబర్ 19 (మనం న్యూస్): అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో నిర్వహించనున్న 36వ జాతీయ కిసాన్ మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయం దొడ్డి కొమురయ్య భవనంలో మహాసభల ప్రచారంలో భాగంగా బెలూన్లను ఆవిష్కరించారు. అలాగే మహాసభల ఆహ్వాన సంఘం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతాంగ ప్రయోజనాలను కాపాడటం, వ్యవసాయ రంగాన్ని రక్షించడం లక్ష్యంగా మహాసభల్లో విస్తృతంగా చర్చ జరగనుందని తెలిపారు.

**లక్ష మందితో భారీ ప్రదర్శన**

నవంబర్ 15న నల్లగొండలో లక్ష మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు జూలకంటి రంగారెడ్డి వెల్లడించారు. మహాసభల సందర్భంగా సుమారు 300 స్టాళ్లతో వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలు, ఎరువులు, విత్తనాలు, శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం, నూతన వ్యవసాయ పరికరాలను రైతులకు పరిచయం చేయనున్నట్లు పేర్కొన్నారు. వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, సెమినార్లు నిర్వహించనున్నట్లు వివరించారు.

**రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వ్యవసాయ రంగానికి నష్టం కలిగించేలా ఉన్నాయని జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలు, విద్యుత్ సవరణ బిల్లు, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ లేకపోవడం వంటి అంశాలపై మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా విదేశీ వ్యవసాయ ఉత్పత్తులకు భారత మార్కెట్లో విస్తృత అవకాశాలు కల్పిస్తే దేశీయ రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల ఆధీనంలోకి వెళ్లకుండా కాపాడేందుకు రైతులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వీరపల్లి వెంకటేశ్వర్లు, కందాల ప్రమీల, బొంతల చంద్రారెడ్డి, తుమ్మల వీరారెడ్డి, నారీ ఐలయ్య, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, ఎండి సలీం పాల్గొన్నారు.



## అన్న ప్రసాద వితరణకు మించినది మరొకటి లేదు

### అన్నదాత చవగాని నరేందర్ గౌడ్

పెన్ పహాడ్ అక్టోబర్ 19 (మనం న్యూస్):అన్న ప్రసాద వితరణకు మించిన పుణ్యం మరొకటి లేదని అన్న ప్రసాద వితరణ దాత శ్రీనివాస్ బిల్డర్స్ అధినేత చవగాని నరేందర్ గౌడ్ అన్నారు సోమవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చవగాని బ్రదర్స్ గ్రామంలో శ్రీ ఆదిపరాశక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణను ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించి మాట్లాడారు దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఐకమత్యంతో, భక్తిభావంతో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో సోదరభావం, ఐక్యత, సేవాభావం పెంపొందుతాయని తెలిపారు దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఎంపీడీఓ జానయ్య,ఏపీఓ రవి,వెంకన్న,పుట్ట సతీష్ నెమ్మది నరేష్,కరింగుల రాజు మామిడి సైదులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయాల బాటలో ప్రతి అడుగు సాగాలి!

### ప్రతి కుటుంబంలో సంతోషాల పండుగ వెలగాలి

**సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వడ్డే సైదిరెడ్డి**



మాడుగులపల్లి, అక్టోబర్ 19 (మనం న్యూస్) : విజయదశమి పర్వదినం సందర్భంగా మాడుగులపల్లి మండల ప్రజలకు సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వడ్డే సైదిరెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, విజయాలు నింపాలని ఆకాంక్షించారు. మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకున్నారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ప్రజల మధ్య ఐకమత్యం, సోదరభావం మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికీ విజయాలను అందించి, కుటుంబాల్లో సుఖశాంతులు నింపాలని వడ్డే సైదిరెడ్డి పేర్కొన్నారు.

## దుర్గా మాత ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### ప్రత్యేక పూజలు నిర్వహించిన కామిశెట్టి వెంకటేశ్వర్లు విజయనిర్మల దంపతులు



కోదాడ, అక్టోబర్ 19(మనం న్యూస్): దుర్గా మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని లాయర్ కామిశెట్టి వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో పొట్టి శ్రీరాములు సెంటర్లో ఏర్పాటుచేసిన కనకదుర్గ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కామిశెట్టి వెంకటేశ్వర్లు విజయనిర్మల దంపతులు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అన్ని వేళలా అందిస్తానని, భక్తి భావంతో నిర్వహించే పూజా కార్యక్రమాలు, సమాజంలో ఐక్యతను, సేవా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. పండుగలు, ఆధ్యాత్మిక ఉత్సవాలు ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భక్తిశ్రద్ధలతో దుర్గా మాతను ఆరాధిస్తూ ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.

## విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరులకు నివాళి

### అక్టోబర్ 21 -పోలీస్ అమరవీరుల దినోత్సవం



చండూర్,అక్టోబర్ 19 (మనం న్యూస్ ) : సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడం కోసం, ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడటం కోసం ప్రతిరోజూ తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడే ధైర్యశాలి రక్షక భటుడు పోలీస్. కుటుంబానికి దూరంగా, పగలు, రాత్రి అనే తేడా లేకుండా, ఎముకలు కొరికే చలిలో, మండుటెండల్లో విధి నిర్వహణలో ఉండే పోలీసుల త్యాగం వెలకట్టలేనిది. అలాంటి త్యాగశీలురైన పోలీసుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన 'పోలీస్ అమరవీరుల దినోత్సవం' (ౖశీ-శ్రీఱషవ జశీఎఎవఎశీతీ్‌ఱశీఅ ఖుఎ) గా దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు.

### అమరవీరుల దినోత్సవ చారిత్రక నేపథ్యం

ఈ దినోత్సవం వెనుక ఒక చారిత్రక, గుండెల్ని పిండేసే విషాదకరమైన సంఘటన ఉంది. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని 'హాట్ స్ప్రింగ్స్' ప్రాంతంలో భారత సిఆర్పీఎఫ్ (జవాన్ఖీ) బలగాలపై చైనా సైన్యం మెరుపు దాడికి పాల్పడింది. ఈ అనూహ్య దాడిని ఎదుర్కొంటూ, దేశ సరిహద్దుల రక్షణ కోసం మన దేశానికి చెందిన పది మంది ధైర్యశాలి పోలీసు జవాన్లు వీరోచితంగా పోరాడుతూ ప్రాణాలు కోల్పోయారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన ఆ తొలి అమరవీరుల త్యాగానికి గుర్తింపుగా, మరియు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులందరినీ స్మరించుకోవడానికి 1960 జనవరిలో జరిగిన వార్షిక ఇన్‌స్పెక్టర్ జనరల్స్ సమావేశంలో అక్టోబర్ 21ను 'పోలీస్ అమరవీరుల దినోత్సవంగా' ప్రకటించడం జరిగింది.

### సమాజం కోసం పోలీసుల త్యాగం:

ఒక సాధారణ పౌరుడు ప్రశాంతంగా నిద్రపోతున్నాడంటే, దానికి వెనుక ఒక పోలీస్ నిద్రలేని రాత్రులు గడపడం కారణమై ఉంటుంది. శాంతిభద్రతల పరిరక్షణ, ఉగ్రవాద నిర్మూలన, నేరాల నియంత్రణ, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పండుగలు మరియు పెద్ద సభలలో ప్రజల భద్రతను పర్యవేక్షించడం వంటి ఎన్నో బాధ్యతలను పోలీసులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ బాధ్యత నిర్వహణలో ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు కుటుంబానికి అండగా ఉండాల్సిన వారు విధి నిర్వహణలోనే శాశ్వతంగా నిద్రపోతున్నారు. వారి కుటుంబాల త్యాగం కూడా ఎంతో గొప్పది. (పోలీస్‌పరేడ్‌గ్రౌండ్స్ లో పోలీస్‌అమల వీరులకు ఘన నివాళి ) గత సంవత్సర కాలంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల పేర్లు చదివి వినిపిస్తారు, ఉన్నతాధికారులు నాయకులు, ప్రజాప్రతినిధులు అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తారు. అమరవీరుల పోలీస్ అమరవీరుల గౌరవం గాలిలోకి కాల్పులు జరిపి రెండు నిమిషాలు మౌనం పాటించి తమ అశ్రునివాళీని అర్పిస్తారు." దేశం కోసం ప్రాణాలర్పించిన అమర వీరులు ఎప్పటికీ చిరస్మరణీయులు" పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేసే వారే కాదు మన భద్రతకు ఒక కవచం.. "చండూర్ ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ " పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారి త్యాగాలను స్మరించడం మనందరి కనీస బాధ్యత, వారందరికీ అండగా ఉండడం సమాజం యొక్క విధి. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఆ మహానుభావులందరికీ హృదయపూర్వక నివాళులు..

## దసరా వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### ఎస్సై ఐలయ్య గౌడ్



ఆత్మకూర్ ఎస్: అక్టోబర్ 19 మనం న్యూస్ : మండల ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో, సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆత్మకూర్ ఎస్ ఎస్సై మామునూరి ఐలయ్య గౌడ్ ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలకు తావివ్వకుండా ప్రజలందరూ సంయమనం పాటించాలని ఆయన పిలుపునిచ్చారు.విజయదశమి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడకూడదని సూచించారు. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించినా, గొడవలకు పాల్పడినా అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై కోరారు.

## భట్టుగూడెంలో దుర్గామాతను దర్శించుకున్న గోలి ప్రణీత పింగల్ రెడ్డి

బీబీనగర్: అక్టోబర్19, (మనం న్యూస్) : మండలంలోని భట్టుగూడెం గ్రామంలో రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దుంప శంకర్, నివాస్ రెడ్డి, మేకల మల్లేష్, బాత్క మధు, నరసింహ, హరీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు దుర్గామాత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



# దుర్గామాతకు ప్రత్యేక పూజలు.. అన్నదానం

బీబీనగర్: అక్టోబర్19, (మనం న్యూస్) : మండల కేంద్రంలోని శ్రీ దుర్గామాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గత పదేళ్లుగా నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మహిషాసురమర్దిని అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు




కాసుల ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఉప్పలంచి శ్రీకాంత్, పంజాల వెంకటేష్ గౌడ్, మండల గ్రంథాలయ అధ్యక్షుడు పంజాల సదానందం గౌడ్, వార్డు సభ్యులు ఆకుల రవీందర్, కాసుల మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్, నెల్లుట్ల శ్రీశైలం, మంగ అశోక్, బుర్ర సుదర్శన్, సోమ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, యువజన సభ్యులు పాల్గొన్నారు.





## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్

బీబీనగర్: అక్టోబర్19, (మనం న్యూస్) : శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని కొండమడుగు గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు మహిషాసుర మర్దిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భాషబోయిన పెంటయ్య, మాజీ ఉపసర్పంచ్ కనకబోయిన గోపాల్, రాజమల్లేష్, వెంకటేష్, జంగయ్య, ఎండీ మున్నా, రాము, ఆంజనేయులు, శ్రీరాములు, నాగరాజ్, సందీప్, కిరణ్, జంగయ్య గిరి తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### బీబీనగర్‌లో ప్రజా ప్రభుత్వ ఆధ్వర్యంలో కార్డుల పంపిణీ

బీబీనగర్: అక్టోబర్19, (మనం న్యూస్) : ప్రజా ప్రభుత్వంలో భాగంగా బీబీనగర్ గ్రామపంచాయతీ సమీపంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు టంటం రాఘవేంద్ర, ఉపసర్పంచ్ గోలి నరసింహారెడ్డి, పాలకవర్గ సభ్యులు, అధికారి నర్సింహులు ఆధ్వర్యంలో లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు ఆకుల రాజలక్ష్మి, ఆకుల రవీందర్, కాసుల వరలక్ష్మి, కాసుల మహేష్, పంజాల ప్రవీణ్ గౌడ్, నెల్లుట్ల శ్రీశైలం, రొడ్డ శ్రీనివాస్, మంగ అశోక్, సోమ శివ, పిట్టల శ్యామల, పిట్టల శ్రీనివాస్, బుర్ర సుదర్శన్, మాజీ వార్డు సభ్యుడు సామల వేణు, పీఏసీఎస్ డైరెక్టర్ ఉప్పలంచి శ్రీకాంత్, కాసుల సత్యనారాయణ, కాసుల సాయి, గోరుకంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందించడంలో స్మార్ట్ రేషన్ కార్డులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.






# కొత్తగూడెంలో ఘనంగా సద్దుల బతుకమ్మ

### మహిళలకు గ్రామ యువత ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం

అనంతగిరి, అక్టోబర్ 19(మనం న్యూస్):మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు, యువతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గ్రామ యువత ఆధ్వర్యంలో వారికి బహుమతులను అందజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని యువత పేర్కొన్నారు.గ్రామంలో ఐకమత్యం, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని వారు తెలిపారు. బతుకమ్మ వేడుకలను విజయవంతం చేసిన మహిళలు, యువతులు, గ్రామ ప్రజలకు గ్రామ యువత సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలకు బహుమతులు అందజేసిన వారిలో కలకుంట్ల వీరయ్య, బట్టు గోపీకృష్ణ, గౌతమ్, బట్టు గోపి, మధు, బట్టు ఉదయ్ కిరణ్, కలకుంట్ల సురేష్, సునీల్ గోపి తదితరులు పాల్గొన్నారు.

### బంగారం లాంటి ఆకుతో పాటు..

# బంగారం జాగ్రత్తలు కూడా తీసుకోండి

- సీఐ అశోక్ రెడ్డి

నాగర్ కర్నూల్ (మనం అక్టోబర్ 19 ): దసరా పండుగను పురస్కరించుకుని నాగర్ కర్నూల్ మినీ ట్యాంక్ బండ్ పైన ఉన్న జమ్మి చెట్టు వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలంతా అలాయ్ బలాయ్ తీసుకోవడానికి అక్కడికే తరలివస్తున్న నేపథ్యంలో నాగర్ కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి భద్రతా సూచనలు చేశారు. బంగారం లాంటి జమ్మి ఆకును పంచుకునే ఈ సమయంలో, ఇంట్లో ఉన్న బంగారం జాగ్రత్తలు కూడా తీసుకోవడం మర్చిపోవద్దని ఆయన ప్రజలను కోరారు. పండుగ వేళ చాలా ఇళ్లు తాళం వేసి ఉండటంతో దొంగల బెడద ఉంటుందని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మినీ ట్యాంక్ బండ్ పరిసరాల్లో విపరీతమైన రద్దీ ఉండటం వల్ల చిన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి చేయి వదలవద్దని, వారి జేబులో తల్లిదండ్రుల ఫోన్ నంబర్ ఉంచాలని తెలిపారు. అలాగే జేబు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలందరూ పోలీసు వారికి సహకరించి పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని, ఏదైనా అనుమానాస్పద సంఘటన కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సీఐ అశోక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బిక్షపతి గౌడ్‌కు పరామర్శ

బీబీనగర్: అక్టోబర్19, (మనం న్యూస్) : మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు యర్కల బిక్షపతి గౌడ్ ఇటీవల కాలు ఫ్రాక్చర్ కావడంతో బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ ఆయనను సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కనకబోయిన గోపాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు కనకబోయిన మల్లేష్, దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్, కడెం జంగయ్య, ఆడెపు ఆంజనేయులు, కడెం శ్రీకాంత్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎండీ మున్నా తదితరులు పాల్గొన్నారు.

